# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది



## మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ

హైదరాబాద్ పెన్ పవర్:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు వారికి కేవలం 17శాతమే ఇచ్చి మోసం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రతి పండగకు మహిళలకు చీరలిస్తే.. రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్ల కోసమే పంపిణీ చేస్తున్నారని దుయ్యబట్టారు. సిద్దిపేటలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన దీక్షా దివస్

-2 లో

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శుక్రవారం 28 నవంబర్ 2025 పేజీలు 8

మిక్కిలినేని మను చౌదరి.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్..




# పోలింగ్ కేంద్రాల వారీ ఓటరు డేటాను..!
# డిజిటల్ పట్టికగా మార్చాలి

## మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశం..



- ఓటరు డేటాను పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసి, అనంతరం స్ప్రెడ్‌షీట్‌లోకి మార్చాలి..
- మేడ్చల్ జిలా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 27:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న అన్ని నిర్వహణాత్మక ఓటరు నమోదు అధికారులు (ఈఆర్‌ఓలు), తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాల వారీగా (పీఎస్-వైజ్) ఓటరు డేటాను ముందుగా పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసి, అనంతరం దానిని స్ప్రెడ్‌షీట్ రూపంలోకి మార్చాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు.. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు సమాచార నిర్వహణను సులభతరం చేయడానికి పోలింగ్ కేంద్రాల వారీగా, డేటాను పీడీఎఫ్ నుంచి స్ప్రెడ్‌షీట్ రూపంలోకి మార్చడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు.అలాగే సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో శోధన (సెర్చ్) సౌకర్యాన్ని మరింత విస్తరించినట్లు తెలిపారు. ఇంటి నంబర్, పేరు, ఓటరు గుర్తింపు సంఖ్య (ఈపిక్ నంబర్) ఆధారంగా ఓటర్ల వివరాలను శోధించే వెసులుబాటు అందుబాటులోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. 2002 మ్యాపింగ్ డేటాను పూర్తిస్థాయిలో (100 శాతం) శోధన ద్వారా పూర్తి చేయాలని ఈఆర్‌ఓలకు సూచించారు.. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు సిబ్బంది, కంప్యూటర్లు మరియు ఇతర సాంకేతిక సదుపాయాలను వెంటనే సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉపేందర్‌రెడ్డి, హెచ్ విభాగం సూపరింటెండెంట్ మతీన్, ఈఆర్‌ఓలు తదితర అధికారులు పాల్గొన్నారు..

## కేసీఆర్ ఉన్నన్ని రోజులే బీఆర్ఎస్‌లో హరీశ్ రావు..
# తర్వాత ఆయన దారి ఆయనదే



హైదరాబాద్ పెన్ పవర్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. వరంగల్ పర్యటన సందర్భంగా కేటీఆర్ తనపై చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కడియం శ్రీహరి దమ్ము ఉన్న నాయకుడని.. కేటీఆర్ మాదిరిగా అయ్య అండ చూసుకొని రాజకీయాలు చేయట్లేదని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే నిన్ను అడిగేవారెవరు..? కేసీఆర్ లేకపోతే నీ ఐడెంటిటీ ఎక్కడిది..? కేటీఆర్?ను ప్రశ్నించారు. కడియం శ్రీహరికి కుటుంబ రాజకీయాలు లేవని.. స్వతహాగా ఎదిగొచ్చిన నాయకుడని అన్నారు. విలువలు, నీతి గురించి నువ్వు మాట్లాడుతున్నావా..

-2 లో

## బీసీలకు 42% రిజర్వేషన్ల అంశాన్ని
## పార్లమెంటు సమావేశాల్లో
# ప్రస్తావించండి



## అఖిలపక్ష ఎంపీల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ పెన్ పవర్: ఎంపీలు పార్టీలకతీతంగా బృందంగా ఏర్పడి రాష్ట్ర ప్రయోజనాలపై ప్రధాని, కేంద్ర మంత్రులకు విజ్ఞప్తులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో అఖిలపక్ష ఎంపీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. “రాజకీయాలకతీతంగా ఎంపీల సమావేశం ఏర్పాటు చేశాం. బీసీల కు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చే అంశాన్ని

-2 లో

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది

- మొదటి పేజి తరువాయి

సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు 29 చరిత్రను మలుపు తిప్పిన రోజని, కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగాల వల్లే తెలంగాణ సాకారమైందన్నారు. రాష్ట్ర సాధనకు ఉద్యమ గడ్డ అయిన సిద్దిపేటలో 1,531 రోజుల దీక్షలు కొనసాగడం ఓ చరిత్ర అని పేర్కొన్నారు. ఆ జ్ఞాపకాలను పదిలంగా ఉంచేందుకు క్యాంపు కార్యాలయం ఎదుట ఈ నెల 29న పైలాన్ ఆవిష్కరిస్తామన్నారు. 29 నుంచి డిసెంబరు 9 వరకు ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాల్లో 'ఉద్యమంలో నేను' అనే ట్యాగ్‌లైన్‌తో పోస్టులు చేయాలని పిలుపునిచ్చారు. నేతలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి, ఫారూఖ్ హుసేన్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాళోజీ వర్సిటీలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి..**

కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ వైద్య కమిషన్ ఛైర్మన్‌కు, రాష్ట్ర గవర్నర్‌కు హరీశ్‌రావు గురువారం లేఖ రాశారు. "గత కొన్ని నెలలుగా కాళోజీ వర్సిటీలో పాలన గాడి తప్పింది. వివిధ పరీక్షల్లో తప్పుడు ప్రశ్నపత్రాలు విద్యార్థులకు ఇవ్వడం, ప్రైవేటు వైద్య, నర్సింగ్ కళాశాలలపై తనిఖీల పేరుతో వాటి నుంచి భారీగా వసూళ్లు చేయడం, పరీక్షల నిర్వహణలో పూర్తి బాధ్యతారాహిత్యం లాంటివి వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలో వీసీ నందకుమార్‌రెడ్డిని వెంటనే తొలగించాలి. విజిలెన్స్, వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన నివేదికను విడుదల, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి" అని హరీశ్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించండి

- మొదటి పేజి తరువాయి

పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించాలి. వాయిదా తీర్మానం ద్వారా ఈ అంశంపై చర్చించేలా ప్రయత్నించండి. అన్ని పార్టీల ఎంపీలు కలిసి ప్రధానికి వినతిపత్రం సమర్పించండి. ప్రధాని సమయం ఇస్తే సీఎం అధ్యక్షతన దిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. బీసీ బిల్లులకు శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం లభించగా.. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. దిల్లీలో ప్రత్యేక ప్రణాళికా విభాగం ఏర్పాటు చేశాం. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఎంపీలు అడిగే సమాచారాన్ని వీలైనంత త్వరగా అందజేస్తారు. విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి కేంద్ర మంత్రులను, ఎంపీలను ఆహ్వానించాలని భావిస్తున్నాం. ఆసక్తి ఉన్న ఎంపీలు పేర్లు ఇస్తే కమిటీ సభ్యులుగా నమోదు చేస్తాం" అని పేర్కొన్నారు. సమావేశంలో సెమీ కండక్టర్ల అంశంపై చర్చించారు.

**ఎంపీలు ఏమన్నారంటే..**

రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఇతర సమస్యలపై విన్నవించేందుకు ప్రధాని సమయం తీసుకుని అందరం కలుద్దామని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు (భాజపా) సూచించారు. ఆదిలాబాద్-పటాన్‌చెరు రైల్వే లైన్ డీపీఆర్ తయారు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ క్యాడర్ వివరాలు అందజేస్తే పార్టీలకతీతంగా కేంద్రానికి లేఖ ఇద్దామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని, తెలంగాణకు అవసరమైన బొగ్గు గనుల విషయంలో అందరం కలిసి సంబంధిత మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మద్దతు తెలిపారు. మహబూబ్‌నగర్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రానికి లేఖ రాయాలని, గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ సర్వే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. పోలవరం ప్రాజెక్టు వెనుక జలాలతో లక్ష మంది ముంపు బారిన పడే ప్రమాదం ఉందని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ చెప్పారు. ములుగు-ఏటూరునాగారం రహదారిని కేంద్రం మంజూరు చేసినా టెండర్లు ఖరారు కాలేదన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనిదినాలు తగ్గిపోయాయని జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయం భూసేకరణపై స్పష్టత ఇవ్వాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ కోరారు. వరంగల్ నగరంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటుపై కేంద్రానికి లేఖ రాయాలని ఎంపీ కడియం కావ్య కోరారు. సమావేశంలో ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఉన్నన్ని రోజులే బీఆర్ఎస్‌లో హరీశ్ రావు..

# తర్వాత ఆయన దారి ఆయనదే

- మొదటి పేజి తరువాయి

గత పదేళ్లలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను మీ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చినప్పుడు ఏమైపోయినవి ఈ విలువలు అని ప్రశ్నించారు. ఆ రోజు ఏం పీకుతున్నవ్.. కేసీఆర్ తప్పు అని అప్పుడు ఎందుకు చెప్పలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదన్నారు. కేటీఆర్ నాయకత్వంపై సందేహాలున్నాయని.. అతడి దగ్గర పని చేయలేకనే కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లిందన్నారు. కేటీఆర్ అంటేనే ఐరన్ లెగ్ అని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అతడి నాయకత్వంలో పని చేయలేకపోతున్నారని ఆరోపించారు. కేసీఆర్ కోసమే హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నాడని.. సమయం చూసి హరీష్ రావు కూడా ఆయన దారి ఆయన చూసుకుంటాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీకి కేటీఆర్ నాయకత్వం పనికి రాదని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తెలుసన్నారు. ఇకనైనా అహంకారం, బలుపుతో మాట్లాడటం మానేయాలని హితవు పలికారు. పెద్ద నాయకునివి కావాలంటే బలుపు, అహంకారం తగ్గించుకోవాలని సూచించారు.

## పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు

# జారీ నామినేషన్ల స్వీకరణ ప్రారంభం:

హైదరాబాద్ పెన్ పవర్: కరీంనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు. తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పనులు మొదలు

హైదరాబాద్ పెన్ పవర్:
రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయా లతో ముందుకు వెళుతుందా, వెనక్కి వెళుతుందా.. అనే అనుమానాలు కలుగుతు న్నాయి. మరోవైపు విద్యుత్తు రంగ నిపుణుల నుంచి తీవ్ర ఆశ్చ ర్యం, అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి. నిర్ణయాలపై చర్చ మొదలైంది. రాష్ట్రంలో ఏటికేడాది పెరుగుతున్న విద్యుత్తు డిమాం డ్, అలాగే రాబోయే పదేండ్లకు ఎంత కరెం టు అవసరం, ఎంత ఉత్పత్తి అవసరమనేదానిపై క్యాబినెట్ భేటీలోచర్చించి, అధికా రులు తయారుచేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను చూసిన తరువాత రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యు త్తు ప్లాంట్‌ను నిర్మించాలని, అలాగే పాల్వంచ, మక్తల్‌లో థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలనే నిర్ణయాలపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తంఅవుతోంది. ఇప్పటికే ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల నుంచి వస్తున్న కాలుష్యం, గుట్టలకొద్దీ పోగవుతున్న బూడిదను ఏం చేయాలో తెలియక అధికారులు అల్లాడుతుండగా.. మరిన్ని థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలనే ఆలోచనపై విద్యుత్‌రంగ నిపుణుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి థర్మల్ విద్యుత్తు కన్నా.. రెన్యూవబుల్ (పునరుద్ధరణీయ) ఇంధన వనరుల ఉత్పత్తి, వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం అనేక రకాల పథకాలను అమలులోకి తీసుకొస్తోంది. పర్యావరణానికి విఘాతం కల్గించే థర్మల్ విద్యుత్తును మెల్లగా తగ్గిస్తూ.. సౌర, పవన, జల విద్యుత్తులపై దృష్టి సారించేలా మార్గదర్శకాలను కూడా కేంద్రం జారీచేసింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం క్యాబినెట్ సమావేశంలో ఇందుకు అనుగుణంగా.. 3,000 మెగావాట్ల సౌర విద్యుత్తు కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండ ర్లు పిలవాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే కొత్తగా 2,000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్‌ను కొనుగోలుకు వీలుగా టెండర్లు పిలవాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనితోపాటు రాష్ట్రం లో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా.. ఆసక్తిచూపే కంపెనీలను అవసరమైన భూమి, నీటిని కేటాయించాలనికూడా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుని ప్రకటించారు. ఈ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ముందుగా మన డిస్కంలకే అమ్మాలనే షరతుపైకూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితోపాటు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా.. రాష్ట్రంలో కొత్తగా స్థాపించే పరిశ్రమలు వాటి అవసరాలమేరకు సొంతంగా (క్యాప్టివ్) ఉత్పత్తి చేసుకు నేందుకు వీలుగా వెంటనే అనుమతులు ఇవ్వాలనికూడా నిర్ణయం తీసుకోవడం గమనార్హం. నిజానికి ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తి పీఎల్ఎఫ్ (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్)ను మెల్లమెల్లగా తగ్గిస్తూ వస్తున్నారు. సౌర, జల, వాయు విద్యు త్తు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఇలా థర్మల్‌ను తగ్గిస్తూ వస్తున్నారు. తెలంగా ణ జోన్‌కో ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొత్తం 5580 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాలున్నాయి. 2023- 24లో 79.64 శాతం పీఎల్ఎఫ్‌తో విద్యుత్తును ఉత్ప త్తి చేయగా.. 2024-25లో 65.01 శాతం పీఎల్ఎఫ్‌తో థర్మల్ విద్యుత్తు ప్లాంట్ల లో ఉత్పత్తిని చేశారు. అదే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (నవంబర్ 13 నాటికి) కేవలం 56.03 శాతం పీఎల్ఎఫ్‌తోనే థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ఉత్పత్తి చేస్తుండటం గమనార్హం. పైగా యాదాద్రి థర్మల్‌లో మరో మూడు యూనిట్లు (2400 మెగావా ట్లు) వచ్చే సంవత్సరం నాటికి పూర్తిగా అందుబాటులోకి రా నుంది. దీనికితోడు ప్రైవేటు థర్మల్ ప్లాంట్ల నుంచి, అలాగే కేంద్రం నుంచి మనకు వస్తున్న థర్మల్ విద్యుతు ఉండనే ఉంది. ఇదీ కాకుం డా.. సింగరేణి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద మూడో యూనిట్ (800 మెగావాట్లు) పనులుకూడాద

ప్రారంభం అయ్యాయి. ఒకవంక థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) శాతాన్ని తగ్గిస్తూ... ఉత్పత్తిని తగ్గిస్తూనే.. మరోవంక కేంద్రం రెన్యూవబుల ఎనర్జీపై మార్గదర్శకాలను ఉటంకిస్తూ.. సౌర, వాయు, జల విద్యుత్తు ఉత్పత్తి, వినియోగంపై ఫోకస్ పెట్టామని చెబుతున్న ప్రభుత్వం.. మరోవైపు కొత్తగా థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలనే ఆలోచన చేయడం విద్యు త్తు రంగ నిపుణులు, రాజకీయ విశ్లేషకుల అసంతృప్తికి కారణమవుతోంది. సౌర విద్యుత్తు పగటిపూట ఉత్పత్తి అవుతుందని.. రాత్రిపూట, డిమాండ్ ఉన్నప్పుడు ఎలా అనే అనుమానాలకు పరిష్కారం చూపింది.. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్ఎస్). మంగళవారమే తెలంగాణ జోన్‌కో ఆధ్వర్యంలో 750 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్తును నిల్వచేసి డిమాండ్ ఉన్నప్పుడు వాడుకునేలా గ్లోబల్ టెండర్లనుకూడా పలిచింది. అలాగే సింగరేణి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మందమర్రిలో ఒక మెగావాట్ సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్ఎస్) నిర్మాణం పూర్తయ్యింది. రెండు రోజుల్లో దీనిని ప్రారంభించనున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇలాంటి బీఈఎస్ఎస్ లను ఏర్పాటు చేస్తామని సింగరేణి ప్రకటించింది. అంటే ఇంతవరకు లేని విధంగా సౌలభ్యం మనకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 5,580 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేస్తున్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల నుంచి వస్తోన్న బూడిదను ఏం చేసుకోవాలో అర్థంకాక.. అధికా రులు తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో సుమారు 10 కోట్ల మెట్రిక్ టన్నుల బూడిద పేరుకుపోయిందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మరిన్ని థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలని క్యాబినెట్‌లో తీర్మానించడం.. పైగా అసలే బొగ్గు లేని మక్తల్ లాంటి ప్రదేశాల్లో థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై అధ్యయనం చేయాలనే క్యాబినెట్ నిర్ణయం వెను క ఏం జరిగి ఉంటుందనే ఊహాగానాలు పుట్టుకొస్తున్నాయి. పర్యావరణహితమైన రెన్యూవబుల్ ఎనర్జీ, అలాగే గ్రీన్, క్లీన్ ఎనర్జీపై మంచి నిర్ణయాలు తీసుకున్నారని అందరూ అనుకు న్నారు. కానీ.. రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యు త్తు కేంద్రంతోపాటు.. పాల్వంచతోపాటు

బొగ్గు గనులతో ఎలాం టి సంబంధంలేని మక్తల్‌లో థర్మల్ విద్యు త్తు కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కూడా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం విస్మయం. రాష్ట్రంలో పరిస్థితులు సౌర, పవన, హైడ్రో, పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తికి అనుకూలంగా ఉండగా.. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకున్న క్యాబినెట్.. మరోవైపు పర్యావరణానికి విఘాత కల్గిస్తున్న, ఇప్పటికే కోట్ల మెట్రిక్ టన్నుల బూడిద నిల్వలను మనకు మిగిల్చిన థర్మల్ విద్యుత్తు కేంద్రాలను కొత్తగా నిర్మించాలనే నిర్ణయం తీసుకోవడంతో.. ప్రభుత్వం ముందుకు వెళుతుందా.. వెనక్కి వెళుతుందా.. అనుమానాలు కలుగుతున్నాయి.

## మామండూరు పరిధిలో 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

హైదరాబాద్ పెన్ పవర్:మామండూరు పరిధిలో 20 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె.అల్లీభాషా టీమ్ స్థానిక ఎఫ్బీఓ జాన్ శామ్యూల్ తో కలసి బుధవారం రేణిగుంట మండలం మామండూరు నుంచి కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున కాకిరేవులపెంట వద్ద ఇద్దరు వ్యక్తులు కనిపించారు. వారు టాస్క్ ఫోర్స్ సిబ్బంది ని చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు. వారిని మామండూరు స్థానికులుగా గుర్తించారు. వారిని విచారించి, పరిసరాల్లో వేటుకగా ఆ ప్రాంతంలో దాచి ఉన్న 20ఎర్రచందనం దుంగలను కనుగొన్నారు. అరెస్టయిన వారితో పాటు ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ వీరిని విచారించారు. తరువాత ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

## ఇక రెండు గంటల్లో చెన్నై

హైదరాబాద్ పెన్ పవర్:చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబా ద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేది కను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురా నుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది. తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు. దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## డీసీపీ కార్యాలయం ముందు అయ్యప్ప భక్తుల నిరసన

హైదరాబాద్ పెన్ పవర్:అయ్యప్ప మాల ధరించిన కాంచన్ బాగ్ ఎస్ ఐ కృష్ణ కాంత్ కు ఇచ్చిన మెమో ను ఉపసంహరించుకోవాలని భారీగా సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి కార్యాలయానికి అయ్యప్ప భక్తులు చేరుకున్నారు. విధి నిర్వహణ సమయంలో అయ్యప్ప మాల ధరించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటు అదనపు డీసీపీ శ్రీకాంత్ మెమో జారీ చేశారు. అయ్యప్ప మాల వేసుకుంటే సెలవులు తీసుకోవాలని తెలుపుతూ మేమో జారీ చేసారు. ఈ ఘటన సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. అయ్యప్ప స్వామిలు,హిందూ సంఘాలు, బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మతాచరణకు సంబంధించిన అంశాల్లో పోలీసు శాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర పండుగలు, ఇతర మతాల సందర్భాల్లో పోలీసులు వ్యవహరించే తీరు, అదే సమయంలో ఈ చర్య తీసుకోవడం ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పారదర్శక వివరణ ఇవ్వాలనే డిమాండ్ చేస్తున్నారు. ఇతర మతాల పండుగలకు గివ్వులు ఇస్తూ, మరో మతం వారికి ఉపవాసాలు భోజనాలు పెడుతున్న పోలీసుల తీరు ఇలా అంటూ ప్రశ్నించారు.

## డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించిన అయ్యప్ప భక్తులు

హైదరాబాద్ పెన్ పవర్: కాంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ లో ఓ ఎసై అయ్యప్ప మాల వేసుకుంటే ఆ ఎసై కు ఉన్నతాధికారులు మోమో జారీ చేయడంతో డిజిపి కార్యాలయాన్ని అయ్యప్పలు ముట్టడించారు. ఎసై కు ఇచ్చిన మెమోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. డిజిపి కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించిన అయ్యప్ప స్వాములను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు , అయ్యప్ప స్వాములను మధ్య వాగ్వాదం , తోపులాట జరిగింది. పోలీసులు ఆందోళన చేస్తున్న అయ్యప్పలను అరెస్ట్ చేసారు.

# కేసీఆర్ అలా.. రేవంత్‌రెడ్డి ఇలా.. ఇద్దరి ఆలోచనలో ఎంత వ్యత్యాసం




**హైదరాబాద్ పెన్ పవర్:**
కేసీఆర్.. అలియాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు.. తెలంగాణ ఉద్యమ సారధి. ప్రత్యేక రాష్ట్రానికి పదేళ్లు సీఎం. టీడీపీ నుంచే రాజకీయ ఓనమాలు నేర్చుకున్న కేసీఆర్.. తర్వాత పార్టీని వీడి.. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రస్తుతం బీఆర్ఎస్ స్థాపించాడు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారు. సబ్బండ వర్గాలను ఏకం చేశాడు. సకల జనుల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర కల సాకారమైంది. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు పదేళ్లు కేసీఆర్‌కు అధికారం ఇచ్చారు. తనవంతు బాధ్యతగా ఆయన తెలంగాణను చాలా అభివృద్ధి చేశారు. అయితే కేసీఆర్ ఆలోచనా విధానం అంతా నేనే.. అన్నట్లుగా ఉంటుంది. పదేళ్ల తర్వాత తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి.. ఈయన కూడా టీడీపీలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు. ఐదేళ్ల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. చచ్చిపోయిందనుకున్న పార్టీకి పునరుజ్జీవం తెచ్చి.. అధికారంలోకి తీసుకువచ్చారు. సీఎంగా రెండేళ్లుగా పాలన సాగిస్తున్నారు. అయితే కేసీఆర్ ఆలోచనకు భిన్నంగా రేవంత్ ఆలోచనలు ఉంటున్నాయి. హైదరాబాద్ నగర అభివృద్ధి, పాలనా పనితీరు మెరుగుదలకి 27 మున్సిపాలిటీల్ని జీహెచ్ఎంసీకి విలీనం చేయడం కీలకం. గతంలో చిన్న మున్సిపాలిటీలుగా పనిచేస్తున్న ప్రాంతాలు ఇప్పుడు పెద్ద పరిధిలో సమన్వయపూర్వక అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఇది నగరంలో నగర ప్రణాళిక, నిధి వినియోగ దిశగా సౌకర్యాలు త్వరితగతిన అందించేందుకు సహాయపడుతుంది. బ్యాటరీ స్టోరేజీ (బీఈఎస్ఎస్) ప్లాంట్లతోపాటు, పంప్డ్ హైడ్రో స్టోరేజీ సాంకేతికతలను కూడా ప్రోత్సహించి, పీకవర్స్, ఆఫ్ పీకవర్స్ సమయాల్లో విద్యుత్ సరఫరా నిలకడనిచ్చే చర్యలు తీసుకుంటున్నారు. ఇది పర్యావరణ హితం కలిగించే పునరుద్ధరించదగిన శక్తి వినియోగానికి దారితీస్తుంది. కేసీఆర్ ప్రభుత్వ కాలంలో తీసుకున్న కొన్ని విద్యుత్ రంగ నిర్ణయాలు నష్టదాయకమైనవి, సబ్‌క్రిటికల్ ప్లాంట్లు, అధికధర ప్రైవేట్ పవర్ కొనుగోలు, సరైన సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం మొదలైన లోపాల వలన నష్టాలు ఏర్పడ్డాయి. ఈ మార్గం వదిలించి నూతన విధానాలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టడం తెలంగాణ పునరుద్ధరణ దిశ. మూడు వేల మెగావాట్ల సోలార్ పవర్ ఒప్పందాలు, మెట్రో, ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం వంటి ప్రాజెక్టులు కలిసి నగర అభివృద్ధి, విద్యుత్ వ్యవస్థల ఆధునికీకరణ తెలంగాణకు కొత్త మార్గనిర్దేశం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ విధాన నష్టాలు, రేవంత్ రెడ్డి కొత్త సాంకేతికతల ప్రయోజనాలు, జీహెచ్ఎంసీ విస్తరణ, విద్యుత్ రంగంలో పరిష్కారాలు స్పష్టంగా గుర్తించవచ్చును. తెలంగాణ విద్యుత్ విధానానికి ఇది ఒక ప్రధాన దశాబ్దం, అది వేగంగా, స్థిరంగా అభివృద్ధి చెందుతుంది.

# నర్సాపూర్ కాంగ్రెస్కు భారీ షాక్.. బీఆర్ఎస్ గూటికి కీలక నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని కాంక్షిస్తూ నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక కాంగ్రెస్ నాయకులు గులాబీ గూటికి చేరారు. స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అంజనేయులు (మాజీ %గ్రుజ%), శరత్ చంద్ర, మల్లేశం, నర్సింహారెడ్డి, అరవింద్ బాబు మరియు ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్ రావు గారు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే 'నయవంచన' అని, ప్రతి వర్గాన్ని మోసం చేసిన చరిత్ర ఆ పార్టీదని ఆరోపించారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, ఏ ఒక్కరికీ మేలు జరగలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ, నేడు కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో పయనిస్తోందన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు కేవలం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికేనని ఆరోపించారు. వృద్ధులకు రూ.4000 పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం, విద్యార్థులకు విద్యా భరోసా, నిరుద్యోగులకు ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు, ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీలు.. ఇలా అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో "కరెంటు నుండి కాంటా దాకా" రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోవోల్టేజీతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. కొనుగోలు కేంద్రాలు సక్రమంగా లేక, ధాన్యం దళారుల పాలవుతోందని మండిపడ్డారు. రైతుబంధు, రుణమాఫీ, పంటల బీమా, బోనస్ వంటి పథకాలన్నీ అటకెక్కాయని విమర్శించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసాలను ఎక్కడికక్కడ ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండాయేనని, కేసీఆర్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.

# మాదాపూర్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ

**ఎన్ఎస్ఎస్ ఇన్ఫోటెక్ పేరుతో మోసం..**

**శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు వల**

**400 మంది విద్యార్థుల నుంచి లక్షల్లో డబ్బులు వసూలు**

**హైదరాబాద్ పెన్ పవర్::**మాదాపూర్‌లో ఎన్ఎస్ఎస్ ఇన్ఫోటెక్ పేరుతో మోసం బయటపడింది. శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు వల వేసిందని బాధితులు వాపోతున్నారు. ఒక్కో విద్యార్థి నుంచి 3 లక్షలుమాదాపూర్ పీ ఎస్ లో పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ లోని ఐటీ విభాగం లో ప్రాజెక్టు ఉన్నదని చెప్పి మమ్మల్ని జాయిన్ చేసుకున్నారు.. ఒక్కొక్కరం రెండు నుండి నాలుగు లక్షలు ఇచ్చాము.. పెంటపాటి శ్రీనివాస్, స్వామి నాయుడు ఇద్దరు డబ్బులు తీసుకున్నారు.. వసూలు చేసిందని అన్నారు. స్వామినాయుడు భారీగా డబ్బులు వసూలు చేసి పరారైయాడని ఆరోపించారు.

# డిసెంబర్ 2న మంథని నుండి అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు




**హైదరాబాద్ పెన్ పవర్:**మంథని మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా డిసెంబర్ నెల 4తేదిన తమిళనాడులోని అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు మంథని డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడిపించనున్నట్లు డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ తెలిపారు. డిసెంబర్ నెల 2వ తేదీన సాయంత్రం మంథని బస్టాండ్ నుంచి బయలుదేరి కరీంనగర్, హైదరాబాద్ మీదుగా కాణిపాకం మరియు గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 3వ తేదీన రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 4వ తేదీన సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి 5వ తేదీన ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం బయలుదేరి కరీంనగర్ మీదుగా మంథని కి చేరుకుంటుందన్నారు. చార్జి ఒక్కరికి ఫుల్ టికెట్ రూ.5040 హాఫ్ టికెట్ రూ.3790 ఉంటుందని తెలిపినారు. మంథని పరిసర ప్రాంత ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. టికెట్ బుకింగ్ కొరకు మంథని డిపో నందు గాని ఈ 9959225923, 9948671514 నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# వికారాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం

**24 గుంటల భూమి కోసం రెండు సంవత్సరాల నుండి కాలయాపన.**

**హైదరాబాద్ పెన్ పవర్:**వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం చిట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఈరోజు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన గేట్ పై ఎక్కి ఒక తాడు తీసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు శ్రీనివాస్ కు నచ్చజెప్పి కిందికి దింపారు. 24 గుంటల పట్టా పాస్ బుక్ మాకు ఉన్నా కూడా ఫారెస్ట్ అధికారులు ఆ భూమిని ఫారెస్ట్ ఆధీనంలోనే పెట్టడంతో మనస్థాపానికి చెందిన శ్రీనివాస్ , 24 గుంటల భూమి కోసం సూసైడ్ నోట్ రాసి ఈరోజు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ గేట్ పైన ఎక్కి ఆత్మహత్యయత్నం కు ప్రయత్నం చేసాడు.

## వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మీన్ బాషా కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు. జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇ డి ఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవ వధువు ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:**వంట సరిగ్గా చేయట్లేదని భార్యను భర్త పుట్టింట్లో వదిలేసాడు. నువ్వు నాకు అక్కర్లేదు అక్కడే చావు అంటూ దూషించడంతో, మనస్తాపానికి గురయ్యి నవ వధువు ఆత్మహత్య చేసుకుంది. వికారాబాద్ జిల్లా పరిగి మండలం మల్లెమోనిగూడెం గ్రామానికి చెందిన శివలింగంతో , ధరూర్ మండలం గడ్డమీద గంగారం గ్రామానికి చెందిన శిరీష(21)కు పెద్దలు వివాహం జరిపించారు. వంట సరిగ్గా చేయడం లేదని, తనకంటే తక్కువగా చదువుకుందని శివలింగం తరచూ భార్యను వేధించడం మొదలు పెట్టాడు. భర్త వేధింపులతో విసిగిపోయి తిరగబడగా, భార్యను పుట్టింట్లో వదిలేసి వచ్చాడు. తర్వాత రోజు ఫోన్ చేయగా, నువ్వు నాకు అక్కర్లేదు అక్కడే చావు అని భార్యను దూషించాడు. భర్త వేధింపులు తాళలేక, తీవ్ర మనస్తాపానికి గురై శిరిష్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తమ కూతురి చావుకు అల్లుడే కారణమని, తనపై కఠిన చర్యలు తీసుకోవాలని శిరీష తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## డీజీపీ ఆఫీసును ముట్టడించిన అయ్యప్ప స్వాములు..అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**లక్డికాపూల్ డీజీపీ కార్యాలయ ముట్టడికి అయ్యప్ప స్వాములు, బీజేవైఎం నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ??అయ్యప్ప దీక్షలో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ ఉద్యోగుల పట్ల... తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానంతో... హిందూ భక్తుల మనోభావాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడాన్ని నిరసిస్తూ తెలంగాణ డీజీపీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. డీజీపీ కార్యాలయానికి దూసుకెళ్లడానికి యత్నించిన స్వాములను పోలీసులు అడ్డుకున్నారె. వారిని పోలీసులు అరెస్టు చేసారు.

# మరో వారం విచారణ...

**హైదరాబాద్ పెన్ పవర్:**
లుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట




లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు.ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

# వైట్ హౌస్ దగ్గర కాల్పుల కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:**
మెరికా రాజధాని వాషింగ్టన్‌లో ఉన్న వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్‌కు చెందిన ఇద్దరు సభ్యులపై బుధవారం వైట్ హౌస్‌కు కొద్ది దూరంలో కాల్పులు జరిగాయి. తీవ్రంగా గాయపడిన గార్డ్ సభ్యులు ఆసుపత్రి పాలయ్యారని ఎఫ్బీ: డైరెక్టర్ కాష్ పటేల్, వాషింగ్టన్ మేయర్ మురియెల్ బౌసర్ పేర్కొన్నారు. టార్గెటెడ్‌గానే దాడి జరిగిందని మేయర్ మురియెల్ బౌసర్ అభివర్ణించడం భద్రతా సంస్థలలో ఆందోళనలను రేకెత్తించింది.ఘటన జరిగిన వెంటనేఎఫ్బీ:, స్థానిక పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గాయపడిన సైనికులకు వెంటనే చికిత్స అందించామనిఎఫ్బీ: డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. కాల్పులు జరిపిన తర్వాత ఒక అనుమానితుడిని కూడా అరెస్టు చేశారు. వాషింగ్టన్, %ణజ%లో ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులపై కాల్పులు జరిపిన నిందితుడిని 29 ఏళ్ల ఆఫ్ఘన్ పౌరుడు రహ్మానుల్లాగా గుర్తించినట్లు %చీదీజ% నివేదికలు చెబుతున్నాయి. ఈ దాడి సైనికులను కావాలనే లక్ష్యంగా చేసుకుని జరిగిందా అని కూపీ లాగేందుకు ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి. అంతేకాకుండా, ఈ కేసును ఉగ్రవాద కోణం నుంచి దర్యాప్తు చేస్తున్నారు.సోషల్ మీడియాలో ప్రసారం అవుతున్న వీడియోలు %జుమీ% బృందాలు గాయపడిన సైనికులకు %జూ=% నిర్వహిస్తున్నట్లు చూపిస్తున్నాయి. రక్తపు మరకలు, పగిలిన గ్లాస్‌లు, రోడ్డుపై స్పష్టంగా కనిపించాయి. ఘటన జరిగిన నిమిషాల్లోనే, పెద్ద సంఖ్యలో పోలీసులు, అగ్నిమాపక విభాగాలు, హెలికాప్టర్లు

ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కాల్పులు జరిగిన ప్రాంతం మొత్తాన్ని భయాందోళనలకు గురిచేశాయని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు.వాషింగ్టన్, డిసిలో నేషనల్ గార్డ్ మోహరింపు గత కొన్ని నెలలుగా ఒక ప్రధాన రాజకీయ సమస్యగా ఉంది. ఆగస్టులో నగరానికి 300 మందికి పైగా సైనికులను మోహరించారు, వారిలో చాలామంది తిరిగి వచ్చారు. ఇటీవల, 160 మంది సైనికులు తమ మోహరింపును విస్తరించాలని నిర్ణయించుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు, దీనిని ఒక దారుణమైన ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. అమెరికా రాజధానికి 500 మంది అదనపు సైనికులను మోహరించాలని ట్రంప్ పెంటగాన్‌ను ఆదేశించారుమధ్యాహ్నం వైట్ హౌస్ నుండి కొన్ని బ్లాక్‌ల దూరంలో వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్ సైనికులపై మెరుపుదాడి జరిగింది. దాడి తర్వాత కాంప్లెక్స్ వెంటనే మూసివేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో ట్రంప్ ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో క్లబ్‌లో ఉన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీడియో ప్రసంగంలో ఇలా అన్నారు. థాంక్స్ గివింగ్ సందర్భంగా, వాషింగ్టన్, %ణజ%లో పనిచేస్తున్న ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులను కాల్చి చంపారు. "ఇది మన మొత్తం దేశానికి వ్యతిరేకంగా జరిగిన నేరం, ఇది మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన దాడి" అని ఆయన అన్నారు.మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికాలోకి ప్రవేశించిన ప్రతి వ్యక్తిని కూడా తనిఖీ చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. కాల్పుల ఘటనలో పాల్గొన్న వ్యక్తి 2021లో నిందితుడు ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికాలోకి ప్రవేశించాడని %ణు్ణు% విశ్వసిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటన అమెరికాలో నివసిస్తున్న ఆఫ్ఘన్ పౌరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మరింత తీవ్రతరం చేస్తుంది. 29 ఏళ్ల రహ్మానుల్లా లకన్వాల్ అనే అనుమానితుడిని కాల్పుల్లో గాయపడిన తర్వాత అదుపులోకి తీసుకున్నారు. ఆఫ్ఘన్ జాతీయుడైన లకన్వాల్ 2021లో అమెరికాకు వచ్చినట్లు సమాచారం. కాల్పులను ఉగ్రవాద చర్యగా దర్యాప్తు చేస్తున్నట్లు న్యాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# గ్రూప్-2 2019 ర్యాంకర్లకు భారీ ఊరట..

## సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన డివిజన్ బెంచ్



**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ హైకోర్టులో గ్రూప్-2 2019 ర్యాంకర్లకు గురువారం భారీ ఊరట లభించింది. 2019 సెలెక్షన్ లిస్ట్‌ను రద్దు చేస్తూ నవంబర్ 18న సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. మెరిట్ లిస్ట్ చెల్లదని ప్రకటించిన సింగిల్ బెంచ్ ఆదేశాలను నిలిపివేసి ర్యాంకర్లకు తాత్కాలిక రక్షణ అందించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసిన డివిజన్ బెంచ్, ఈ కేసులో మరిన్ని వాదనలు వినాలని నిర్ణయించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) 2015లో 1,032 గ్రూప్-2 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. 2016 నవంబర్‌లో జరిగిన పరీక్షల ఫలితాలు 2019 అక్టోబర్ 24న విడుదలయ్యాయి. అయితే, ఈ ఫలితాలపై తీవ్ర వివాదాలు ఏర్పడ్డాయి. ఓఎమ్ఆర్ షీట్లలో అవకతవకలు, వైటెనర్ ఉపయోగం, ఎరేసర్ మార్కులు, డబుల్ బబులింగ్ వంటివి జరిగాయని గుర్తించారు. ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీ 2017లో ఇలాంటి షీట్లను మూల్యాంకనం చేయకూడదని సిఫారసు చేసింది. కానీ టీజీపీఎస్సీ ఈ మార్గదర్శకాలను పాటించకపోవడంతో, అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో సింగిల్ బెంచ్ జస్టిస్ నగేష్ భీమపాక నవంబర్ 18న కీలక తీర్పు ఇచ్చారు. 2019 సెలెక్షన్ లిస్ట్‌ను రద్దు చేస్తూ తీరపు ఇచ్చారు. మునుపటి డివిజన్ బెంచ్ తీర్పు , సాంకేతిక కమిటీ సిఫారసులకు అనుగుణంగా పునఃమూల్యాంకనం చేయాలని, అర్హ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ ప్రక్రియను ఎనిమిది వారాల్లో పూర్తి చేయాలని గడువు విధించింది. ఈ తీర్పు 1,032 మంది ఎంపికైన అధికారులకు షాక్‌గా నిలిచింది. సింగిల్ బెంచ్ తీర్పును సవాలు చేస్తూ, పలువురు ర్యాంకర్లు , టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. గురువారం జరిగిన విచారణలో, డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఆదేశాలను మధ్యంతరంగా సస్పెండ్ చేసింది. మెరిట్ లిస్ట్‌ను తాత్కాలికంగా పునరుద్ధరించడం ద్వారా, ర్యాంకర్లు తమ స్థానాలను కోల్పోకుండా ఉండేలా చేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులు ర్యాంకర్లకు పెద్ద ఊరటగా మారాయి, ఎందుకంటే ఇప్పటికే వారు ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. తదుపరి విచారణను జనవరి మొదటి వారంలో చేపడతారు. రెండు వైపులా వాదనలు మరింత వివరంగా వినాలని, అందరి హక్కులను రక్షించేలా తీర్పు ఇవ్వాలని బెంచ్ సూచించింది. ఈ వివాదం 2019లోనే మొదలైంది. ఓఎమ్ఆర్ షీట్లలో పార్ట్-ఎ మాత్రమే మూల్యాంకనం చేయాలని సాంకేతిక కమిటీ సిఫారసు చేసినా, టీజీపీఎస్సీ పార్ట్-బీని కూడా పరిగణలోకి తీసుకుంది. ఇది మునుపటి డివిజన్ బెంచ్ ఆదేశాలకు విరుద్ధమని అభ్యర్థులు వాదించారు.

# అంతర్గత భద్రతపై కేంద్రం దృష్టి

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం వికసిత భారత్..2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం..అభివృద్ధి అంటే ప్రతి రంగంలోనూ ముందుండటం..అందులో కీలకమైన దేశ అంతర్గత భద్రతపై దృష్టి సారించింది కేంద్రం..ఇందుకోసం దేశ అంతర్గత భద్రతను బలోపేతం చేయడం పై పోలీస్ ఉన్నతాధికారుల వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనుంది కేంద్రం. నవంబర్ 28- 30 మూడు రోజులపాటు రాయ్ పూర్ లో 60వ అఖిల భారత డీజీపీ-ఐజీపీల అత్యున్నత భద్రతా అధికారుల సమావేశాలు వేదిక కానున్నాయి. ఐఐఎం నయా రాయ్‌పూర్ క్యాంపస్‌లో జరగనున్న సమావేశాలలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ వివిధ రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొంటారు. వికసిత భారత్ %-% భద్రతా ప్రమాణాలు థీమ్ తో జరగనున్న అఖిల భారత డీజీపీ-ఐజీపీ సమావేశాల్లో పోలీసింగ్ సవాళ్లను పరిష్కరించడంలో సాధించిన పురోగతి పై సమీక్ష జరగనుంది..సురక్షిత భారత్ నిర్మాణం కోసం భవిష్యత్తు లక్ష్యాలపై రోడ్‌మ్యాప్‌ను రూపొందించనున్నారు. వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాద నిరోధం, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, పోలీసింగ్‌లో ఫోరెన్సిక్ సైన్స్, %ూ×% వాడకం పై చర్చలు జరగనున్నాయిఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో జరిగే 60వ అఖిల భారత డైరెక్టర్ జనరల్స్/ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ సమావేశంలో పాల్గొననున్నారు ప్రధాని మోదీ..నవంబర్ 28 నుండి 30 వరకు మూడు రోజుల పాటు జరిగే సమావేశంలో ఇప్పటివరకు ఎదురవుతున్న కీలకమైన పోలీసింగ్ సవాళ్లను పరిష్కరించడంలో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు.. వికసిత భారత్ జాతీయ దృక్పథానికి అనుగుణంగా సురక్షిత భారత్ ను నిర్మించడానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతున్నాయి..వికసిత భారత్ %-% భద్రతా ప్రమాణాలు అనే ప్రధాన ఇతివృత్తంతో జరిగే ఈ సమావేశంలో, వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాద నిరోధం, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, పోలీసింగ్‌లో ఫోరెన్సిక్ సైన్స్, కృత్రిమ మేధస్సు వాడకం వంటి కీలక భద్రతా అంశాలపై వివరణాత్మక చర్చలు విధినిర్వహణలో విశిష్ట సేవలందించిన పోలీసులకు రాష్ట్రపతి పోలీసు పతకాలను ప్రధానమంత్రి అందజేస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ పోలీసు అధికారులు.. భద్రతా నిర్వాహకులు విస్తృత శ్రేణి జాతీయ భద్రతా సమస్యలపై బహిరంగ, అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఈ సమావేశం ఒక కీలకమైన ఇంటరాక్టివ్ వేదికను అందిస్తుంది. నేరాలను పరిష్కరించడంలో, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో, అంతర్గత భద్రతా ముప్పులకు ప్రతిస్పందించడంలో వృత్తిపరమైన పద్ధతులను రూపొందించడం, పరస్పర సహకారం అందించుకోవడంతో పాటు, పోలీసు దళాలు ఎదుర్కొంటున్న సమస్యలు,కార్యాచరణ, మౌలిక సదుపాయాలు సంక్షేమ సంబంధిత సవాళ్ల పై ఈ సమావేశాల్లో చర్చలు జరగనున్నాయి.2014 నుండి, ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో పోలీసు ఉన్నతాధికారుల సమావేశం యొక్క ఫార్మాట్ నిరంతరం అప్‌గ్రేడ్ చేయబడుతుంది.., అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో అఖిల భారత డీజీపీ-ఐజీపీల వార్షిక సమావేశాలు జరుగుతున్నాయి.ఈ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటూ దేశ అంతర్గత భద్రతను ముమ్మరం చేస్తున్నాయి%శా%గతంలో గౌహతి (అస్సాం), రాన్ ఆఫ్ కచ్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), టెకన్‌పూర్ (గ్వాలియర్, మధ్యప్రదేశ్), స్టాట్యూ ఆఫ్ యూనిటీ (కెవాడియా, గుజరాత్), పూణే (మహారాష్ట్ర), లక్నో (ఉత్తరప్రదేశ్), న్యూఢిల్లీ, జైపూర్ (రాజస్థాన్) , భువనేశ్వర్ (ఒడిశా)లలో డిజిపి, ఐజిపి సమావేశాలు జరిగాయి%శా% ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ సంవత్సరం 60వ సమావేశం ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరగనుందిప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ వార్షిక సమావేశాల్లో నిరంతరం ఆసక్తి కనబరుస్తూ, అర్థవంతమైన చర్చలను ప్రోత్సహిస్తూ, పోలీసింగ్ పై కొత్త ఆలోచనలు వెలువడే వాతావరణాన్ని పెంపొందిస్తున్నారు%శా% అంతర్గత భద్రత విధాన విషయాలపై ప్రధానమంత్రితో కొందరు పోలీసులు నేరుగా తమ దృక్పథాలను,అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుంది..మూడు రోజులపాటు జరిగే సమావేశంలో కేంద్ర హోం మంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, సహాయ మంత్రులు (హోం వ్యవహారాలు), రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల డీజీపీలు, కేంద్ర పోలీసు సంస్థల అధిపతులు పాల్గొంటారు. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల హోం శాఖ అధిపతులు , %ణ×+, ్రూ% హోదాల్లోని కొంతమంది ఎంపిక చేసిన అత్యాధునిక స్థాయి పోలీసు అధికారులు కూడా ఈ సంవత్సరం సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొంటారు

# 5 ఏళ్లలో 100 కోట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు స్టేట్స్‌లో వన్ వీక్ నుంచి టాప్ ట్రెండింగ్‌లో ఐబొమ్మ టాపిక్ నడుస్తోంది.అరెస్ట్ అవడం, పైరసీ వెబ్‌సైట్‌ను క్లోజ్ చేయడం.. ఇదంతా ఒక వెర్షన్ మాత్రమే. మరో వెర్షన్‌పై పెద్ద డిస్కషనే జరుగుతోందిప్పుడు. ఇటు సినీ ప్రేక్షకులతోపాటు అటు సాధారణ ప్రజలూ తనవైపు చూసేలా చేసిన ఈ ఐబొమ్మ రవి హీరోనా? విలనా? అనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. ఐబొమ్మ రవిది మొదటి నుంచి క్రిమినల్ మెంటాలిటీ అని పోలీసులు తేల్చారు. పెళ్లికి ముందు నుంచే అనేక క్రిమినల్ చర్యలకు పాల్పడ్డట్టు గుర్తించారు. అమీర్‌పేట్‌లో ఉంటూ ప్రహ్లాద్ అనే తన స్నేహితుడి గుర్తింపు కార్డులను తీసుకొని అనేక నేరాలు చేసినట్లు గుర్తించారు. పెళ్లయిన తర్వాత కూడా రవి తన తీరు మార్చుకోలేదు. భార్యతో పాటు, తన కూతురిపై చేయి చేసుకునేవాడని పోలీసులు తెలిపారు. ఈ కారణాలతోనే రవికి తన భార్య విడాకులు ఇచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఐబొమ్మ రవి భార్యను సైతం విచారించారు పోలీసులు. తనను చిత్రహింసలకు గురిచేసినట్లు ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు చివరి రోజు విచారణలో రవి లగ్జరీ లైఫ్ స్టైల్‌పై ఆరాతీశారు పోలీసులు. ఐబొమ్మ రవి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడినట్లు తేలింది. ప్రతీ 20 రోజులకు విదేశాలకు వెళ్లి ఎంజాయ్ చేసేవాడని గుర్తించారు. నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, అమెరికా, ఫ్రాన్స్, థాయ్‌లాండ్, దుబాయ్ దేశాలకు వెళ్లొచ్చాడు రవి. అరెస్ట్‌కు ముందు ఫ్రాన్స్ నుంచే హైదరాబాద్‌కి వచ్చినట్లు గుర్తించారు. ఇప్పటిదాకా 40 సార్లు ఫారెన్ ట్రిప్స్‌కి వెళ్లాడని.. ప్రతీచోటా లగ్జరీ హోటల్స్‌లో స్టే చేసినట్లు తేల్చారు. ఐబొమ్మ సైట్‌లో బెట్టింగ్ బగ్ పెట్టడం ద్వారా రవికి లక్ష వ్యూస్‌కి 50 డాలర్లు వచ్చేవి. పోస్టర్ డిజైన్ చేసినందుకు స్నేహితుడు నిఖిల్‌కు రవి.. ప్రతి నెలా రూ.50 వేలు ఇచ్చేవాడని పోలీసుల విచారణలో తేలింది. మొత్తంగా క్రైమ్ థ్రిల్లర్ డ్రామాకి కావాల్సిన మసాలా దినుసులన్నీ రవి జీవితంలో ఉన్నాయి. ఐబొమ్మతో రవి ఒక్కడే ఈ మొత్తం పైరసీ చేసినట్టు గుర్తించారు. సినిమాలను పైరసీ చేసి 5 ఏళ్లల్లో 100 కోట్ల రూపాయలు వరకు సంపాదించినట్టు తేల్చారు. 20 కోట్ల రూపాయలకు సంబంధించి బ్యాంకు లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

# ఎస్టిపి ప్లాంట్ వద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఉప్పల్ హిల్స్ ప్రాంతంలో నిర్మించాలని ఆలోచిస్తున్నటువంటి ఎస్టిపి ప్లాంట్ స్థల ఎంపికలోనే అక్రమం జరిగిందని మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కుర్మానగర్లో ఎస్ టి పి ప్లాంట్ నిర్మించవద్దని కాలనీవాసులతో ఆయన
ర్యాలీ నిర్వహించారు. నిర్మిస్తున్న ప్లాంట్ వద్దకు వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అనంతరం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద మురికి నీరును శుద్ధి చేయాలని, చెరువు నీటిని కూడా శుద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులతో కొన్ని వందల కోట్లను హైదరాబాద్కు ఇవ్వడం జరిగింది. ఆ పథకంలో భాగంగా నల్లచెరువు క్రింద ఒక ఎస్ టీ పి ఉంది. దానికి కెపాసిటీని పెంచే అవకాశం ఉన్నప్పటికీ సంబంధం లేనటువంటి మరొక ఎస్టిపిని నిర్మించి కురుమా నగర్ , ఉప్పల్ హిల్స్, లక్ష్మీ నగర్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లుగా భావిస్తు, మరొక ఎస్ టి పి ప్లాంట్ ను తీసుకువచ్చి ఇక్కడ నిర్మించడం అంటే ఇది ఒక సాంకేతిక పరమైన తప్పిదమని అన్నారు. నేను ఒక ఇంజనీర్గా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. ఎక్కడైనా ఏ రాష్ట్రంలో అయినా సరే చెరువుల, కాలువల పైన ఎస్టిపిల నిర్మాణం జరుగుతుంది. ఆ చెరువు ,కాలువలో పారే నీటి నీ శుద్ధి చేసి పంపడమే ఈ ఎస్ టి పి ల పని అన్నారు. శాంతియుతంగా కొనసాగుతున్న ధర్నా, మా అభిప్రాయాన్ని తెలియజేసే నిరసన దీనికి అందరూ సహకరించాలి. ఎక్కడినుంచో పారే నీటిని పైపుల ద్వారా ఇక్కడ తీసుకువచ్చి శుద్ధి చేయడం అంటే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అన్నారు. తక్షణమే ఈ ప్లాంట్ నిర్మించే స్థలాన్ని మార్చాలని కోరారు.

## ఇండస్ట్రియల్ పాలసీపై అసత్య ప్రచారం

### మంత్రి ఉత్తమ్ కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండస్ట్రియల్ పాలసీపై అసత్య ప్రచారం చేస్తున్నారు. పొల్యూషన్ ఫ్రీ చేయడమే పాలసీ లక్ష్యం. పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మేం తెచ్చింది పారదర్శకమైన పాలసీ. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి మేం తెచ్చిన పాలసీ అర్థం కాలేదు. ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకి పంపాలని డిమాండ్ ఉంది. ఇది మేం కొత్తగా తెచ్చిన పాలసీ కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు. పాలసీ మార్చేది లేదని అన్నారు.ఇండస్ట్రియల్ పాలసీ రూపకల్పనలో నేను భాగంగా ఉన్నాను. కొత్త ఇండస్ట్రియల్ పాలసీతో రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదు. విద్యుత్ లో 50 వేల కోట్ల కుంభకోణం కాదు 50 వేల రూపాయల కుంభకోణం కూడా జరగలేదని అన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం

**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్మెంట్ కొన్నది ఎందుకు. భద్రాద్రి ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది? భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టని అన్నారు. నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి అయన నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు.

## మాదాపూర్ లో డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్ పెన్ పవర్:**మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.25 వేల విలువైన 13 గ్రాముల ఎండిఎంయే తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు, గోవాల నుంచి డ్రగ్స్ తీసుకొస్తున్నారని, గతంలో కూడా వీరిపై కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరి

**కరీంనగర్ పెన్ పవర్:**
టీఎన్జీవో భవన్ లో మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు.

జిల్లాలోని మహిళల సంపూర? ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.



కరీంనగర్ టీఎన్జీవో సంఘ భవనంలో ఎన్జీవోల సంఘం, జిల్లా వైద్యారోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. సుమారు 50 వేల రూపాయలు విలువచేసే 45 రకాల పరీక్షలు ఈ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఈ పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా కూడా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే టీఎన్జీవో భవన్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు.

టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతాయని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందులో భాగంగా టీఎన్జీవో భవన్లో 300 మంది అంగన్వాడీ సిబ్బంది సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే మహిళా ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందితోపాటు అపోలో రీచ్, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులు ఈ సేవలో పాల్గొన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సనా, ఉమా శ్రీ, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ్ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలితమేరీ, రమణ, స్వరూపా, లక్ష్మీ బాగ్యలక్ష్మి ఉర్మీళ అస్గర్ అలీ గోవిందాపతి శ్రీనివాస్ వాస్తవి గౌడ్ కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి లవ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ కు సాగు నీరు కోసం పోరాటం



**హైదరాబాద్ పెన్ పవర్:**జుక్కల్ నియోజకవర్గానికి సాగు నీరు ఇచ్చే వ్యవస్థ చాలా తక్కువగా ఉంది. ఇక్కడ నిజాం సాగర్ ఉన్నప్పటికీ దాని ద్వారా జుక్కల్ కు ప్రయోజనం లేని పరిస్థితి వుందని ఎమ్మెల్సీ కవిల అన్నారు.

జుక్కల్ లో చెరువుల ద్వారా 22 వేల ఎకరాలు, కైలాస్ నాలా ద్వారా 9 వేల ఎకరాలు సాగు అవుతోంది. మహారాష్ట్ర తో పంచాయతీ కారణంగా లెండి ప్రాజెక్ట్ ఏళ్ల తరబడి పూర్తి కాకుండా ఉంది. జుక్కల్ లో 40 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని నాగమడుగు లిఫ్ట్ ప్లాన్ చేశారు. మంజీర నది నుంచి మనం నీటిని ఎత్తిపోసుకోవాలి. అందుకోసం దాదాపు 2 వందల ఎకరాలపై పైగా భూ సేకరణ అవసరం. అయితే పంప్ హౌస్ కు కావాల్సిన 12 ఎకరాలు మాత్రమే సేకరించారు. కరకట్ట, చెక్ డ్యామ్ కోసం 200 ఎకరాల భూ సేకరణ అవసరమైతే గుంట కూడా సేకరించలేదు. పైగా రాళ్లు అడ్డం పెట్టి నిర్మాణాలు మొదలు పెట్టారని అన్నారు.

దీంతో ఇక్కడి మూడు గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. పైగా తమకు నీళ్లు రావని కూడా ఇక్కడి ప్రజలు భయపడుతున్నారు. ప్రభుత్వం దీనికి సంబంధించి పూర్తి వివరాలతో డీపీఆర్ ఉంచాలి. ఏయే గ్రామాలు ముంపునకు గురవుతాయో స్పష్టంగా చెప్పాల్సిన అవసరముంది. అంతకుముందు ఉన్న ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కూడా డీపీఆర్ సిద్ధం చేయలేదు. గత ప్రభుత్వంపై ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ పని చేయాలి. వడ్డెపల్లి పంప్ హౌస్ పనులను ఏళ్లుగా పెండింగ్ పెట్టారు. మా కార్యక్రమం ఉందని తెలిసి రెండు రోజుల క్రితమే క్లీన్ చేసి మోటార్లు ఆన్ చేశారు. అంతకుముందు పూర్తిగా పంప్ హౌస్ లను బంద్ పెట్టిన పరిస్థితి. పనుల పేరు చెప్పి హెవీ వెహికల్స్ వస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది రైతులు ప్రాజెక్ట్ కారణంగా అర, పావు ఎకరం భూమి కోల్పోతున్నారు. కలెక్టర్ ఇక్కడకు వచ్చి రైతుల బాధను చూడాలి. వారికి ఏం నష్ట పరిహారం ఇస్తారో చెప్పాల్సి ఉందని అన్నారు.

గతంలో ఎకరానికి రూ. 17 లక్షలు ఇచ్చారు. కానీ ఇప్పుడు ధరలు పెరిగాయి. ఐతే ఎకరానికి ఎకరం ఇవ్వండి, లేదా ఎకరానికి రూ. 50 లక్షలు ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. దాదాపు రూ. 430 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ కు ఇప్పటి వరకు మూడో వంతు నిధులు కూడా ఇవ్వలేదు. ఆగమాగం నిధులు కేటాయిస్తూ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారు. ఇలా అయితే ప్రాజెక్ట్ పూర్తి కావటానికి ఇంకా చాలా సంవత్సరాలు పట్టే పరిస్థితి ఉంది. ఈ సమస్యను మేము ఇక్కడితో వదిలిపెట్టం. కచ్చితంగా ఫాలో అప్ చేస్తాం. కలెక్టర్ ని, ఇరిగేషన్ అధికారులను కలిసి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాం. అవసరమైతే రైతులతో కలిసి ఇరిగేషన్ మంత్రి ముందు ఆందోళన చేస్తామని అన్నారు.

# విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వైజ్ఞానిక ప్రదర్శనల గురించి ప్రోత్సాహం అందించాలి

**కరీంనగర్: పెన్ పవర్:**విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే పలు వైజ్ఞానిక ప్రదర్శనల గురించి ప్రోత్సాహం అందించాలని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి పలు ప్రదర్శనలు వేదికగా మలుచుకోవాలని తద్వారా వారు రూపొందించిన నమూనాలు ప్రదర్శించవచ్చని కరీంనగర్ జిల్లా విద్యాధికారి శ్రీరాం మొడయ్య అన్నారు. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి వైజ్ఞానిక ప్రదర్శన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా విద్యాధికారి శ్రీరాం మొడయ్య,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి లు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా విద్యాధికారి శ్రీరాం మొడయ్య మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా సృజనాత్మకతకు మారుపేరని, విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టేటువంటి గొప్ప జిల్లా అని అన్నారు.ప్రతి సంవత్సరం కరీంనగర్ జిల్లా నుండి జపాన్ వెళ్లడానికి ఎంపిక అవుతున్నారని హర్షం వ్యక్తం చేస్తూ ఈ సంవత్సరం కూడా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మార్గదర్శకమున జిల్లా స్థాయి బాల వైజ్ఞానికప్రదర్శన 2025 -26 సంవత్సరానికి మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన 2024 25 సంవత్సరానికి ఘనంగా నిర్వహించడానికి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలను వేదికగా ఎంపిక చేసామని తెలిపారు. అన్ని వసతులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరం కూడా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు మొత్తం 717 నమూనాలు నమోదు చేయడం జరిగిందని, ఇందులో నుండి 7 జూనియర్, 7 సీనియర్ రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనకు 126 నమూనాలు నమోదు చేయబడినయని ఇందులో నుండి 13



నమూనాలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ప్రదర్శనకు వివిధ పాఠశాలల యజమాన్యాలు , ఉపాధ్యాయులు అందరు కూడా సహకరించి చక్కటి సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్నటువంటి ప్రతి వేడుక విజయవంతంగా జరిగాయని ఈ ప్రదర్శన కూడా చాలా గొప్పగా జయప్రదం కావాలని ఆకాంక్షించారు. అనంతరం అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చాలా చక్కటి అవకాశం విశ్వాసంతో విద్యాసంస్థలకు ఇచ్చినందుకు జిల్లా పరిపాలనిధికారి పమేలా సత్పతి కి ధన్యవాదాలు తెలియజేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల పక్షాన పాఠశాలను వేదికగా ఇవ్వడం జరిగిందని, ఈ వేదికగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి యొక్క ప్రతిభను చాటాలని సూచించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యాసంస్థల తరఫున చేయుత అందిస్తామని వారికి ఎటువంటి లోటు రాకుండా చక్కటి ప్రదర్శనకు గొప్ప వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మెయిన్ థీమ్:అభివృద్ధి చెందిన భారతదేశం మరియు స్వయం సమృద్ధి భారతదేశం..

సబ్ థీమ్స్:1. సుస్థిర వ్యవసాయం 2.వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్రత్యామ్నాయ మొక్కలు,3.హరిత శక్తి , 4. అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, 5. వినోదపరితమైన గణిత నమోనాలు, 6. ఆరోగ్యం మరియు పరిశు భ్రత, 7. నీటి సంరక్షణ మరియు నిర్వహణ

నవంబర్ 29 డిసెంబరు ఒకటి వరకు ఈ మూడు రోజుల ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా, జిల్లా విద్యాధికారి కన్వీనర్ గా, జిల్లా సైన్స్ అధికారి కో కన్వీనర్ గా వ్యవహరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కట్ట ఆనందం, డిసీఇబీ కార్యదర్శి భగవంత రావు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అటల్ టింకరింగ్ ల్యాబ్స్ సమన్వయకర్త అనంత చార్య , మిల్కూరి శ్రీనివాస్ ,జిల్లా ప్రణాళిక సమన్వయకర్త, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు మానుకోవాలి..

**హైదరాబాద్ పెన్ పవర్:**తనుగుల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతుందనీ మరో నాలుగైదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పూర్తిస్థాయి నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పినట్టు ప్రజాధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసిన ఊరుకోమని హెచ్చరించారు.ఈ రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని,వాస్తవాలు తెలుసుకోకుండా హరీష్ రావు, మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని,ఒకవేళ చెక్ డ్యాం పేల్చితే దాని ఆనవాళ్లు చుట్టుపక్కల పరిసరాల్లో ఉంటాయి కదా చిన్న పటాకా పేలిస్తేనే చల్లాచదరవుతాయనీ అలాంటిది ఇంత పెద్ద చెక్ డ్యాం పేల్చారని ఆరోపణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వాటి ఆనవాళ్లు చూపించడం లేదని అన్నారు.కరీంనగర్ వేదికగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విసిరిన సవాల్ కు కౌశిక్ రెడ్డి, స్పందించడం హాస్యాస్పదమని కాంక్రీట్ కి,గుండు రాయికి తేడా తెలవని కౌశిక్ రెడ్డి,



మాట్లాడడం సిగ్గుచేటనీ,చెక్ డ్యాం పేల్చారు అంటున్న బీఆర్ఎస్ నాయకులు కాంక్రీట్ లో జిలేటిన్ స్టిక్స్ పెడతారా లేదా కుంగిన ప్రదేశం నుండి దూరంగా ఉన్న బండరాలలో పెడతారా అని ప్రశ్నించారు?గతంలో మేము పరిశీలిం చినప్పుడు అక్కడ ఇలాంటి ఆనవాళ్లు ఏం కనబడలేదని,యధాస్థితిలో ఇల్లు నిర్మించేట ప్పుడు కానీ చెక్ డ్యాం కట్టేటప్పుడు కానీ కింద రాళ్లు వేసి కడతారో అలాగే సమాంతరంగా రాళు ఉన్నాయని,కౌశిక్ రెడ్డి మెదడు సరిగా పనిచేయదని అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.నాసిం కమైన నిర్మాణం,కమీషన్ల కక్కుర్తి కోసం నిర్మాణాలు చేపట్టడం ద్వారానే ఇలాంటి నష్టం జరిగిందని,ఇసుకపై నిర్మాణం చేపట్టడం వలన ఇంతటి అనార్థం జరిగిందని,గతంలో 2022 లో కూడా ఈ చెక్ డ్యాం కుంగిందని ఇక్కడి రైతులే చెప్తున్నారని దీంతోపాటు విలాసాగర్, తనుగుల, మల్లారెడ్డిపల్లి,పెద్దపల్లి జిల్లాలో ని నాలుగు చెక్ డ్యాంములు ఆనాడు కూలిపోయా యని అన్నారు.నీటి పారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఇదేనా హరీష్ రావు? ప్రణవ్.. ఐదేళ్లపాటు నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన హరీష్ రావు కౌశిక్ రెడ్డి మాయలో పడ్డారని అందుకే హరీష్ రావు, ను రాజకీయం నుండి రాజీనామా వరకు కౌశిక్ రెడ్డి, తీసుకొచ్చారని ప్రణవ్, అన్నారు.హరీష్ రావు,తో పాటు అక్కడ ఉన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ కి కూడా ఈ విషయంపై అవగాహన ఉందని అందుకే అక్కడ ఏం మాట్లాడలేదని అన్నారు. గుంపుల రామభద్ర స్వామి సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి, బోగస్ ప్రచారాలు చేస్తాడని,అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు రమేష్, పరశురామ్, మహిళా అధ్యక్షురాళ్ళు రేణుక, స్వప్న, సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎంపిలతో భట్టీ భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. పార్లమెంట్ లో ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చ జరిగింది. 12శాఖలకు సంబంధించిన 47 అంశాలను పవర్ర పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమానికి సీఎస్ రామకృష? రావు కాంగ్రెస్ ఎంపీ లు మల్లు రవి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్,రామసహాయం సురేందర్ రెడ్డి,కడియం కావ్య,గడ్డం వంశీ,అనిల్ కుమార్ యాదవ్,బిజెపి ఎంపీ రఘునందన్ రావు, నగేష్ తదితరులు హజరయ్యారు

## ఎంపి వంశీ కి ప్రోటోకాల్ పాటించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఎంపీ గడ్డం వంశీకృష? యువకుడు అతనిని ప్రోత్సహించాల్సిన నాయకులు, ఎందుకు దూరం పెడుతున్నారు. అతనిని పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు ఓటు వేసి గెలిపించుకున్నారు.. మీరు దయ తలిస్తే గెలవలేదని అన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష? పట్ల ప్రోటోకాల్ ను విస్మరించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. పదేపదే ఎంపీ విషయంలో అధికారులు ప్రోటోకాల్ ను ఎందుకు విస్మరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి.. ఎంపీ వంశీ కృష?ను చిన్నచూపు చూస్తే సహించేది లేదు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. కాక వెంకట స్వామి మనువడు ఎంపీ గడ్డం వంశీకృష? మచ్చలేని నాయకుడు. దళిత ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న జిల్లాలోని ప్రజాప్రతినిధులు , అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సమీక్ష



**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయిని దేవి ని ఈరోజు రోడ్లు మరియు భావనల అతిధి గృహం నందు జిల్లా ఎస్పీ డి. జానకి మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలను వివరించారు.అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి అల్లిపూర్ గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు, భద్రతా బందోబస్తు, పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ సెంటర్ సందర్శనలో మహబూబ్నగర్ రూరల్ ఎస్సై విజయ్ గారు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.